


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శనివారం 29-01-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 111 పేజీలు : 08 వెల : 1 రూపాయి



## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలి

### మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి: ఉద్యోగులను చర్చలకు పిలిచినా పీఆర్సీ సాధన కమిటీ వాళ్లు చర్చలకు రాకపోవడం బాధాకరమని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

ఉద్యోగులు రాజకీయ ఆలోచన చేస్తున్నారా అని ప్రశ్నించారు. జీతాలు పడితే కదా.. పెరిగేది, తగ్గేది తెలిసేదని, ఎవరికీ కూడా రూపాయి కూడా తగ్గదని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాల నేతలను మంత్రుల కమిటీ శుక్రవారం మరోసారి సమావేశానికి ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగుల సమస్యల కోసమే కమిటీ వేశామని, ఉద్యోగుల్లో అపోహలు తొలగించేందకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులతో చర్చలకు తాము అందుబాటులో ఉన్నామని మరోసారి స్పష్టం చేశారు. ఘర్షణ వాతావరణం మంచిది కాదని, వాళ్ళు ఎప్పుడు చర్చకు వస్తామంటే అప్పుడే చర్చిస్తామని తెలిపారు.

చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. ప్రభుత్వం పిలిచినా ఉద్యోగులు చర్చలకు రాకపోవడం కరెక్ట్ కాదని అన్నారు.

ఈ రోజు కూడా పీఆర్సీ తరువాయి 2లో..

వ్యవసాయానికి పాడి రైతులు తోడైతేనే

# గిట్టుబాటు ధర

**రాష్ట్రంలో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లు ఏర్పాటు**

**ఏపీలోనే తయారైన పాలు, బాలామృతాన్ని పూర్తిస్థాయిలో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం**

**సీఎం వైఎస్ జగన్ సమక్షంలో అమూల్‌తో ఎంవోయూ**




అమరావతి: సహకార డెయిరీ రంగంలో అంతర్జాతీయ కీర్తినార్జించిన 'అమూల్' సంస్థ ద్వారా రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు ఇకపై ఏపీలోనే తయారైన పాలు, బాలామృతాన్ని పూర్తిస్థాయిలో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగానే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం అమూల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. అనంతపురం జిల్లాలోని 85 గ్రామాల్లో జగనన్న పాలవెల్లువకు అమూల్ శ్రీకారం చుడుతోంది. ఇది మంచి పరిణామం. వ్యవసాయానికి పాడి రైతులు తోడైతేనే గిట్టుబాటు ధర లభిస్తుంది. అమూల్ దేశంలోనే నెంబర్ వన్ సంస్థ. పాలు పోస్తున్న అక్కచెల్లెమ్మలే అమూల్‌కు యజమానులు. ఇప్పటికే ప్రకాశం, వైఎస్సార్ కడప, చిత్తూరు, గుంటూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో జగనన్న పాలవెల్లువ తరువాయి 2లో..

## ఏయూలో ఎస్‌టిపిఐ ఇంక్యుబేషన్ సెంటర్

**- తొలి దశలో 19.75 కోట్లతో 25 వేల చదరపు అడుగల నిర్మాణం**

**- త్వరలో ఎంఓయూ చేసుకోనున్న ఎస్‌టిపిఐ-ఏయూ**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్ర విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిపిఐ) ఆసక్తి వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వ కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిర్వహణలో పనిచేస్తున్న స్వతంత్ర్య వ్యవస్థ ఎస్‌టిపిఐ సంసిద్ధత వ్యక్తం చేసింది. శుక్రవారం ఉదయం ఎస్‌టిపిఐ తరువాయి 2లో..

## కొత్త జిల్లాల ప్రకటనపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేఖలు

- రూ6400 కోట్లతో జిల్లా రహదారుల నిర్మాణం
- గ్రామ స్వరాజ్యం కళ్ల ముందు చూపించిన సిఎం జగన్
- టీనేజర్లకు కోవిడ్ వ్యక్షినేషన్ లో దేశంలో ఏపి టాప్
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పాలనా సౌలభ్యం దృష్టిలో పెట్టుకొని చేసిన కొత్త జిల్లాల ప్రకటనపై రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని, దశాబ్దాలనాటి కలలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాహసోపేత నిర్ణయం కారణంగా సాకారమవడంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వియజసాయి రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. జిల్లాలకు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రముఖుల పేర్లు పెట్టడం పై ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు వెల్లువెత్తుతున్నాయని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సంబరాలు చేసుకుంటు న్నారని తరువాయి 2లో..

## వెబ్‌సైట్‌లలో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలి



తిరుపతి (విజయభాను న్యూస్) : శ్రీవారి ప్రత్యేక దర్శనం రూ.300 టికెట్లను ఫిబ్రవరి నెలకు సంబంధించి టీటీడీ శుక్రవారం ఉదయం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. రోజుకి 12 వేల చొప్పున టోకెన్లను విడుదల చేసింది. ఫిబ్రవరి నెలకు స్లాటర్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టికెట్లను శనివారం ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టీటీడీ పీఆర్‌వో విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. భక్తులంతా టికెట్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌లలో మాత్రమే బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.






## జిల్లాల ఏర్పాటు చారిత్రాత్మకం, అభివృద్ధి దాయకం

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిన కొత్త జిల్లాల ప్రక్రియ రాష్ట్ర చరిత్రలో మరపురాని ఘట్టమని పర్యాటక శాఖ మంత్రి మత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం సర్క్యూట్ హౌస్ లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. విశాఖ జిల్లాను మూడు జిల్లాలుగా చేయడం పట్ల జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులందరం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. అధికారం, అభివృద్ధి వికేంద్రీకారణతో పాటుగా నిధుల సమతూకానికి జిల్లాల ఏర్పటు దోహదం చేస్తుందన్నారు. విశాఖపట్నం జిల్లాను నగరం, గ్రామీణ, గిరిజన జిల్లాలుగా ఏర్పటు చేస్తుండటం ముఖ్యమంత్రి పాలనా దక్షతకు, దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. అడుగడుగునా ఎదురయ్యే అడ్డంకులు, సమస్యలతో పోరాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం ఆయన రాజనీతిజ్ఞతకు నిదర్శనమని కొనియాడారు. 30 రకాల పథకాలు, అనేక సేవలతో 90 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చారని వెల్లడించారు. కుల, మత, ప్రాంతీయ వివక్షతకు తావీయకుండా పూర్తి పారదర్శకతతో ప్రజలకు మేలు చేకూర్చే విధంగా జిల్లాల కూర్పును రూపొందించారన్నారు. జిల్లాలు ఎక్కువైతే రాష్ట్ర, కేంద్ర నిధులు ఎక్కువగా వస్తాయని, సుపరిపాలన ప్రజలందరికీ చేరువవుతుంద న్నారు. ముఖ్యమంత్రికి గిరిజనులంటే ప్రత్యేక అభిమానం వుందని, వారి సర్వతోముఖాభివృద్ధికి అరకు పార్లమెంట్ ను రెండు జిల్లాలుగా చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి దార్శనికతకు వాలంటీర్ల వ్యవస్థ అద్దం పడుతుందని పేర్కొన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ మూలంగా తరువాయి 2లో..

# పెంచిన ఆస్తిపన్ను చెత్త పన్ను అక్రమ పెనాల్టీలు రద్దు చేయాలి




గాజువాక : (విజయభాను న్యూస్ ): పెంచిన ఆస్తిపన్ను చెత్త పన్ను అక్రమ పెనాల్టీలు రద్దు చేయాలని కోరుతూ జీవీఎంసీ గాజువాక జోన్ 67వ వార్డ్ జోగవాని పాలెం శాఖ ఆధ్వర్యంలో గల పెంటయ్య నగర్ 1086446, పెదగంట్యాడ అశోక్ నగర్ 1086450 లలో గల సచివాలయం కార్యదర్శి ( అడ్మిన్ ) లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రజలు కరోనా వలన తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే గోరుచుట్టుపై రోకటి పోటు లాగా చెత్త పన్ను, ఆస్తి పన్ను,మురుగు నీటి పన్ను,కొళాయి పన్నులు పెంచడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు కావున దయచేసి పెంచిన పన్నులు రద్దు చేయాలని కోరుతు వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు.

సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి పాలూరు లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో కే సంతోషం, కే పి కుమార్, వై. సుబ్బారావు, కె వి రమణ , బి వి సత్యనారాయణ గారు కె. కిరీటం , వై గోవింద్ యూ వి ఎస్ ఎన్ వర్మ, ఎం శుభాకర్, సంక్షేమ సంఘం నాయకులు, అశోక్ నగర్ మారుతీ నగర్, జోగ వాణి పాలెం సిపిఎం పార్టీ వార్డు సభ్యులు పెన్షనర్ల సంఘం నాయకులు, అశోక్ నగర్ ప్రజలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# బాషా వాలంటీర్ లు మోకాళ్ళ దీక్ష



అరకులోయ (విజయభాను( న్యూస్)అరకు వేలి మండల కేంద్రంలో తాసిల్దారు కార్యాలయం దగ్గర మాతృభాష వాలంటీర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కాళ్ళు మోకాళ్ళతో నిరసన తెలియజేస్తున్న మాతృభాష వాలంటీర్లు గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న, మాట్లాడుతూ మాతృభాష వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా గిరిజన విద్యార్థుల పైన వైయస్సార్ ప్రభుత్వం తీరు చూస్తుంటే గిరిజన విద్య పైన వివక్ష చూపుతోందని గత మూడు నెలల నుంచి మా సమస్యలు పరిష్కారం చేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు గిరిజన విద్యపైన గిరిజన ప్రాంతంలో ఉన్న వైఎస్సార్ పార్టీ నాయకులకు భాష వాలంటీర్లు సమస్యలు కనపడటం లేదా, ఎన్నికల సమయంలో ,నేను ఉన్నాను నేను విన్నాను ,అన్ని ప్రసారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గెలిచిన తర్వాత గిరిజన విద్య పైన వివక్ష చూపుతున్న వైయస్సార్ ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో గిరిజన మాతృభాష సర్వ నాశనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వము కుట్రపూరితంగా భాష వాలంటీర్లను రెవెన్యూ ల్ చేయకుండా ముండిగా వ్యవహరిస్తుందని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులుండవని ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం జరుగుతుంది మాతృభాష వాలంటీర్లు నాగేంద్ర, ధర్మ రాయ్, వి, జోసెఫ్, నాగేశ్వరావు సువర్ణ కుమారి, వి,అప్పలమ్మ, పి సుశీల తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గురుకుల కళాశాల ను సందర్శించిన ఏ పి ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు



పాడేరు:(విజయభాను) మండల కేంద్రంలో స్థానిక "గిరిజన గురుకుల బాలికల కళాశాలకు" విచ్చేసిన మన "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్" సతక బుల్లిబాబు కి కళాశాల విద్యార్థినులు కవాతుతో ఘన స్వాగతం పలికారు.కళాశాలకు విచ్చేసిన "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్" సతక బుల్లిబాబు కి కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ బాబు పుష్పగుచ్ఛము అందజేస్తూ విద్యార్థినులను పరిచయం చేసారు.అనంతరం విద్యార్థులతో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నవ్యంధ్రప్రదేశ్ లో ఉన్నా 13 జిల్లాలను పునర్విభజన చేస్తూ నూతనంగా మరో 13 జిల్లాలను ఏర్పాటు చేయడానికి సన్నిధం చేస్తున్న విషయం వివారించారు. నూతన 13 జిల్లాలో మన అరకు పార్లమెంట్ స్థానంలో ఉన్నా గిరిజనులకు ప్రత్యకంగా 2 జిల్లాలను "అల్లూరి సీతారామరాజు - మన్యం" ముఖ్యంగా షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నా 'పాడేరుని' కేంద్రంగా మారుస్తూ లిఅల్లూరి సీతారామరాజులి జిల్లాగా నామకరణ చేయనున్నారని తెలిపారు. దీని పై విద్యార్థినులకు వాళ్ల అభిప్రాయాలను తెలియజేయలని కోరారు.కళాశాల విద్యార్థినిలో ఒకరైన నవ్య - శ్రావణి మాట్లాడుతూ జిల్లాలు పునర్విభజన చేయడం మంచిదని దాని వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఉద్యోగవృత్తి పెరుగుతుందని అలానే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పుకొస్తూ ఈ మంచి ఆలోచన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ కళావతి వార్డెన్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# విరివిరిగా విరాళాలు ఇచ్చి ఆదుకోండి సిపిఐ



పాడేరు: (విజయ భాను) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పాడేరులో శుక్రవారం విరివిరిగా విరాళం ఇచ్చి పార్టీని ఆదుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: భారత కమ్యూనిస్టు పార్టీ గా ప్రతి సంవత్సరం నేరుగా ప్రజల దగ్గరకు వెళ్లి విరాళాలు సేకరిస్తున్నమని పేద ప్రజలు సమస్యలపై చేస్తున్న పోరాటాలకు సహకరించాలని విరివిరిగా విరాళం ఇచ్చి ప్రజా పోరాటాలను బలోపేతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పి సత్యనారాయణ, జిల్లా నాయకులు డి సి హెచ్ రాజబాబు ,మండల కార్యదర్శి కూడా రాధాకృష్ణ, రాజుబాబు ,బిమలమ్మ, అమర్, సింగరాయకొండ, లక్ష్మణ్ రావు, చంటి, వెంకట్, కృష్ణ, సాయి కుమార్, రాజా, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి ని విశాఖ జిల్లాలోని కొనసాగించాలి

## - సిపిఐ నాయకులు సత్య ఆంజనేయ



ములగాడ : (విజయభాను న్యూస్): పెందుర్తి నియోజకవర్గాన్ని విశాఖ జిల్లాలోనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ సహాయ కార్యదర్శి కాండ్రేగుల సత్య ఆంజనేయ కోరారు. శుక్రవారం కాకర్లోవ భగత్సింగ్ కార్యాలయంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కాండ్రేగుల సత్య ఆంజనేయ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్పుచేయడం బాగానే ఉన్నా ప్రస్తుతం విశాఖ జిల్లాలో కొనసాగుతున్న పెందుర్తి నియోజకవర్గాన్ని విడదీయడం బాధాకరంగా ఉందని దీనివల్ల ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతాయి అన్నారు. ప్రభుత్వం పునరాలోచించుకొని విశాఖ జిల్లాలోని కొనసాగేటట్టు చూడాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాంబాబు, కనకరాజు,ఎన్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులు చందాలు తో సోలార్ వాటర్ ప్లాంట్ మరమ్మతులు



పాడేరు : (విజయభాను) పంచాయతీ నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఖాతాలో జమ చేసుకోవడం తో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు గ్రామాల్లో కనీసం చిన్న పనులు కూడా చెయ్యలేని పరిస్థితి ఉందని హుకుంపేట మండలం మఠం సర్పంచ్ మఠం శాంతకుమారి ఆవేదన వ్యక్తంచేశారు, ప్రజా ప్రతినిధులు గా ఎన్నికైన గ్రామ పంచాయతీ లో నిధులు లేక ప్రజలు కు తాము న్యాయం చేయలేకపోతున్నామనని ఆమె అన్నారు,హుకుంపేట మండలం మఠం పంచాయితి లో రెండు గ్రామాలకు చెందిన సోలార్ వాటర్ ప్లాంట్ సుమారుగా 10 నెలలుగా రిపేర్ వచ్చి మూలన పడటంతో అధికారులు పట్టించు కొకపోవటంతో గ్రామస్తులు తీవ్ర మంచి నీటి సమస్యతో బాధపడు తుంటే ఇంటింటా చందాలు వేసుకొని బాగు చేయించటం జరిగింద న్నారు, పంచాయితి లో డబ్బులు లేక చిన్న చిన సమస్యలకు కూడా ఇ బ్బందులు పడవలసి వస్తుంది. ప్రభుత్వం వెంటనే పంచాయితీ కి నిధులు విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ,మఠం శాంతికుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



మొదటి పేజీ తరువాయి

## వ్యవసాయానికి పాడి రైతులు తోడైతేనే గిట్టుబాటు ధర

కార్యక్రమం కొనసాగుతోంది. కొత్తగా అనంతపురం జిల్లాలో ప్రారంభిస్తున్నాం. అనంతపురం జిల్లాకు ఇదొక మంచి శుభవార్త. పాడి రైతుకు లీటర్‌కు రూ. 5-20వరకు అదనపు ఆదాయం వస్తోంది. రాష్ట్రంలో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తున్నాం. అమూల్ వచ్చిన తర్వాత ప్రైవేట్ కంపెనీలు రేటు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. పాల సేకరణలో జరిగే మోసాలపై ప్రత్యేక దృష్టి సారించాం' అని సీఎం జగన్ అన్నారు. వీరికి పౌష్టికాహారం రూపంలో గర్భిణీలకు 200 గ్రా. పాలతో పాటు పిల్లలకు రోజూ 100 గ్రా. పాలు, నెలకు 2.5 కేజీల చొప్పున బాలామృతం కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజే స్తోంది. ఇప్పటివరకు వీటిని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు నుంచి నెలకోసారి టెట్రా ప్యాకింగ్ రూపంలో 1.07 కోట్ల లీటర్ల చొప్పున ఏటా 12.84 కోట్ల లీటర్ల పాలు, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సొసైటీ నుంచి ఏటా 48,692 మెట్రిక్ టన్నుల బాలామృతాన్ని అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్నారు. పాలు కోసం రూ.500 కోట్లు ఖర్చు చేస్తుండగా, బాలామృతం కోసం రూ.265 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటిద్వారా ఆర్నెల్ల నుంచి మూడేళ్లలోపు ఉన్న చిన్నారులు 22.50 లక్షల మంది.. గర్భిణీ స్త్రీలు 7.50 లక్షల మంది ఉన్నారు. రాష్ట్రంలో మన పాడి నుంచి ఉత్పత్తి అయ్యే తాజా పాలతో పాటు రాష్ట్ర పరిధిలోనే ప్రాసెస్ చేసిన బాలామృతాన్ని అంగన్‌వాడీలకు అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. దీనివల్ల మన పాడి రైతులకు మేలు జరగడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.ఈ రెండు ప్రాజెక్టులు చేపట్టేందుకు ముందుకొచ్చిన అమూల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకుంది.

## ఏయూలో ఎస్‌టిపిఐ ఇంక్యుబేషన్ సెంటర్

డైరెక్టర్, సైంటిస్ట్ జి సి.వి.డి రామ్ ప్రసాద్ నేతృత్వంలో ఎస్‌టిపిఐ ప్రతినిధుల బృంధం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. తొలి దశలో రూ 19.75 కోట్లు వెచ్చించి 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఎస్‌టిపిఐ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏయూ ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన అధికారిక లేఖను ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి అందజేశారు. దీనిని దశల వారీగా విస్తరిస్తామని, కేవలం తొలిదశలో 19.75 కోట్లు రూపాయలు వెచ్చించడం జరుగుతుందన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూ పంపిన ప్రతిపాదన పరిశీలించి, ఆసక్తి వ్యక్తం చేసిన ఎస్‌టిపిఐ, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయూలో ఇప్పటికే నాస్‌కామ్‌తో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డిఆర్‌డిఓతో ఫుడ్ టెస్టింగ్ ల్యాబరేటరీ, అవంతీ ఫీడ్స్ సంస్థతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్,చెయిర్ ప్రొఫెసర్‌లు, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ ఏర్పాటు చేసిన విషయం వివరించారు. ఏయూలో ప్రత్యేకంగా నిర్మిస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్, కంప్యూటర్ సెంటర్ తదితర అంశాలను వివరించారు.

కార్యక్రమంలో ఎస్‌టిపిఐ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.రవి శంకర్, అడిషనల్ డైరెక్టర్ ఏ.వి మల్లేశ్వర రావు, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాల ప్రకటనపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు

అన్నారు. నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు, పాదయాత్రలు, ప్రజా చైతన్య యాత్రలు సీఎం జగన్ చిత్రపటాలకు పూలాభిషేకాలు, క్షీరాభిషేకాలు నిర్వహించి ప్రభుత్వానికి ప్రజలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలో జిల్లా రహదారుల నిర్మాణం వేగవంతం కానుందని, ప్రభుత్వం రూ.6,400 కోట్లతో రెండు దశల్లో 2,512 కి.మీ. మేర రోడ్ల నిర్మాణాన్ని చేపట్టిందని అన్నారు. మొదటి దశలో భాగంగా ఇప్పటికే 1,244 కి.మీ.రోడ్ల పనులు ఊపందుకున్నాయని. రెండో దశలో 1,268 కి.మీ. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే టెండర్ల ప్రక్రియ చేపట్టనుందని అన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా విప్లవాత్మక మార్పులను రాష్ట్ర ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని. గత రెండేళ్లలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 3.46కోట్ల మందికి సేవలు అందించారని అన్నారు. గ్రామ స్వరాజ్యం కళ్ళ ముందు కనిపించేలా ముఖ్యమంత్రి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు.

ఈ మేరకు నిర్విరామంగా సేవలందిస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.దేశవ్యాప్తంగా టీనేజర్ల వ్యాక్సినేషన్ లో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానంలో నిలిచిందని. కోవిడ్ నియంత్రణలో భాగంగా 15-18 ఏళ్ల లోపు టీనేజర్లకు వ్యాక్సినేషన్ పై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారని ఫలితంగా నిర్దేశించిన లక్ష్యంలో 99 శాతం పూర్తయిందని అన్నారు. ఈ మేరకు కృషి చేసిన సిబ్బందికి అభినందనలు తెలియజేసారు.

## జిల్లాల ఏర్పాటు చారిత్రాత్మకం, అభివృద్ధి దాయకం

కరోనాను సమర్ధవంతంగా ఎదుర్కొనడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లాల ఏర్పాటుపై తలెత్తుతున్న సమస్యలపై విలేకర్లు ప్రశ్నించగా అభ్యంతరాలు, సలహాలు, సూచనలకు నెలరోజుల సమయమిచ్చారని, అందరి అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకుని పూర్తి పారదర్శకంగా జిల్లాలకు తుదిరూపు నివ్వడం జరుగుతుందని తెలిపారు. నాయకులు, వివిధ వర్గాల భిన్నాభిప్రాయాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ భిన్నాభిప్రాయాలున్నా ఏకాభిప్రాయ సాధనే ప్రజాస్వామ్యమని వివరించారు. ఈ సమావేశంలో విశాఖ మేయరు జి.హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె. సుభద్ర, వీఎమ్ఆర్ డిఏ ఛైర్ పర్సన్ ఎ. విజయనిర్మల, ఎమ్.ఎల్.సి. వరదు కళ్యాణి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు, మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కోలా గురువులు,మౌలిక వసతుల కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల విజయ ప్రసాద్, గాజువాక ఎమ్.ఎల్.ఏ. తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలి

సాధన కమిటీ వాళ్ళు చర్చలకు రాలేదని తెలిపారు. తమ పిలుపు మేరకు కొన్ని సంఘాల నాయకులు వచ్చారని, సమస్యలు ప్రస్తావించారని పేర్కొన్నారు. చర్చలకు ఎవరు వచ్చినా మాట్లాడుతామన్నారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమేనని, ఉద్యోగులు, ప్రభుత్వం వేరు కాదని వ్యాఖ్యానించారు.

# నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలి

అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : అచ్యుతాపురం , మోసయ్యపేట రోడ్డు విస్తరణలో షాపులు, ఇల్లు ,భూములు కోల్పోతున్న వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నాలుగు రెట్లు నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు . వీధి వ్యాపారులకు 2016 స్ట్రీట్ వెండర్ చట్టం ప్రకారం 5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని శుక్రవారం నాలుగు రోడ్లు సెంటర్ లో ర్యాలీ నిర్వహించి మానవహారం చేసి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్ ఐ కి వినతిపత్రం అందజేశారు .

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే .లోకనాథం మాట్లాడుతూ దుకాణ సముదాయాలు, ఇల్లు, స్థలాలు యజమానులు త్యాగం చేసి రోడ్ వెడల్పు కు సహకరిస్తున్న నిర్వాసితులకు చట్టప్రకారం నష్ట పరిహారం ఇవ్వకుండా అతి తక్కువ నష్టపరిహారం చూపించి తీసుకోమని బెదిరించడం దుర్మార్గం . చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు చట్టాన్ని అమలు చేయకుండా కనీస నిబంధనలు పాటించకుండా ప్రజల హక్కులను కాలరాస్తున్నారు యజమానుల ఆమోదం, సంప్రదింపులు జరగాలి నిర్వాసితులు అందరకీ ఆమోదయోగ్యమైన నష్టపరిహారం ప్రకటించిన తర్వాత చెక్కులు పంపిణీ చేయాలన్నారు . స్థలాలకు కట్టడాలకు ఎంత ఇస్తున్నారో కూడా తెలియజేయడం లేదని అధికారులు ఇప్పటికైనా నిర్వాసితులుతొ చర్చించి న్యాయమైన పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కార్యదర్శి బుద్ద రంగారావు , రైతు సంఘం నాయకులు కర్రీ అప్పారావు , మహిళా సంఘం నాయకులు ఆర్ లక్ష్మి యువజన సంఘం నాయకులు కే .సోము నాయుడు , కార్మిక నాయకులు రొంగలి రాము , నిర్వాసితులు అబ్బాయి నాయుడు, కనకారావు, రమణ, బాబురావు ,రాజు , శ్యామ్ , రాజేష్ బాలాజీ, శ్రీను ,అనిల్ , రాము తదితరులు పాల్గొన్నారు .

# వినియోగదారుని సేవల సత్వర పరిష్కారానికి బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంగం పాటు పడాలి

- విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన నిరంతర సేవలు అందించాలి
- ఏపీ బిసి విద్యుత్ ఉద్యోగుల డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన ఏపి.ఈ.ఆర్.సీ కమిషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ (రిజిస్టర్ నెంబర్ 651/2020) విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంగం 16వ డైరీ మరియు క్యాలెండర్ ను ఏపి ఈ ఆర్ సి కమిషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా నగరంలో ఉన్న నాగార్జున రెడ్డి ఓ ప్రైవేట్ హోటల్లో ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో చైర్మన్ సివి నాగార్జున రెడ్డి తో పాటు ఎపి.ఈ.ఆర్.సి మెంబర్ టాకూరు రాంసింగ్, ఎపిఈపిడిసియల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జే. పద్మ జనార్ధనరెడ్డి, ఏపి ఈ పి డి సి య ల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే .సంతోష్ రావు, ప్రిసైడింగ్ ఆఫీసర్ ల్యాండ్ యాకక్విసిషన్ , రెహబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ అథారీటి యూ.సత్యారావు పాల్గొన్నారు.మరియు ఆంధ్ర ప్రదేశ్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంగం రాష్ట్ర అద్యక్షులు పోలాకి శ్రీనివాసరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కోసెట్టి అప్పారావు , రాష్ట్ర కోశాధికారి సనపల వెంకటరావు ,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రవి శంకర్ మరియు ఎ పి ఈ పి డి సి ఎల్ కంపెనీ ప్రెసిడెంట్ కే.సాయిబాబు మరియు విజయనగరం , విశాఖపట్నం జిల్లా ప్రెసిడెంట్ రాజ్ కుమార్ , బి. కృష్ణ అన్ని జిల్లా ల బీసీ ఉద్యోగ సంగ నాయకులు డైరీ కార్యక్రమం నకు హాజరైనారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన , నిరంతర సేవలందించాలని,వినియోగదారుని సేవల సత్వర పరిష్కారానికి బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంగం పాటు పడాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యకులు పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎపి ఈ ఆర్ సి అటు వినియోగదారులకు ,ఇటు పంపిణీ సంస్థలకు అనుసంధానంగా మెరుగైన సూచనలు చేశారన్నారు.

# బాధిత కుటుంబాలకు నగదు వితరణ



పూర్ణ మార్కెట్ (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం, 33వ వార్డు వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న కుమ్మరి వీధికి చెందిన పెంటకోట విజయనిర్మలకు రూ.5 వేలు, రోడ్డు ప్రమాదానికి గురైన కంఠంవారి వీధికి చెందిన గుర్ల జయకుమార్ రెడ్డి ( S/o వెంకటరెడ్డి )లకు రూ. 5వేలు చొప్పున తన సొంత నిధులను రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ శుక్రవారం సాయంత్రం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించడానికి వెళ్ళిన సుధాకర్ చలించిపోయి.. చెరో రూ. 5 వేలు చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పచ్చరపల్లి రాము, వైఎస్సార్సీపీ నాయకులు బొడ్డేటి ప్రసాద్, పి.వి.నరసింహారెడ్డి, ఊర్వశి, బాబ్జి, నానాజీ, పిల్లి శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హజరత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దర్శకుడు మణి భూషణ్

విశాఖపట్నం : (విజయభాను న్యూస్ ):

నగరానికి చెందిన ప్రముఖ పర్యటక స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ అధినేత టీవీటూరిజం ఛానల్ జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు మణి భూషణ్ మరియు హీరో నిర్మాత ఆదిత్యభూషణ్ మరియు ఎడిటర్ నీరజభూషణ్ కుటుంభం . విజయనగరం జిల్లా దాకమర్రి ప్రాంతం లో ఉన్న శ్రీ హజరత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలకు హాజరు అయ్యారు. అంగరంగ వైభవంగా కరనో నిభంధనలతో అతి కొద్దిమంది భక్తులతో , ట్రస్ట్ సభ్యులు శ్రీ తిరుపతి రెడ్డి బాబా, శ్రీ రాజు , ఇతర పూజారులు , సేవ కార్యకర్తలు తో నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని టీవీ టూరిజం ప్రేక్షలకు అందించాలని విశాఖపట్నం నుండి ప్రత్యేక అతిధిగా ఆహ్వానం మేరకు దర్శకుడు మణి భూషణ్ వారి టీం తో ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొనున్నారు అని తెలియజేసారు .ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ అతి మహిమానీవతమైన ఈ దర్గా చాల అందంగా నిర్మితమై , బాబావారి అస్సిసులు పొందే విదంగా చల్లని వాతావరణం లో ఎంతో అద్భుతంగా ఉంది . బాబా గారు 1861 సంవత్సరం 27 జనవరి లో జన్మించారని. గురుపరంపరలో లక్షలాదిమంది గురువులను తయారుచేసిన మహిమ గల బాబా తాజుద్దీన్ వారి జన్మదినం ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు తెలుగు రాష్ట్రాల నుండి మరియు దేశ విదేశాల నుండి వచ్చి ఎంతో ఘనంగా నిర్వహిస్తారని వచ్చిన వారికీ అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని. ఇలాంటి శక్తీ గల దర్గాలను ప్రతి ఒక్కరు దర్శించాలని , వారి కోరికలను నెరవేర్చుకునే మార్గం ఇదే అని, శ్రీ హజరత్ తాజుద్దీన్ బాబా వారి శక్తులు , అస్సిసులు ఎనలేనివి అని కొనియాడారు. బాబా తాజుద్దీన్ సందేశం ఏంటేంటే “ సారాయి త్రాగు , ఖురాన్, కాబాను తగలబెట్టు ,కావాలంటే దేవాలయం లో నివసించు , కానీ ఏ మానవుని మనస్సును గాయపరచకు “” హజ్రత్ అబ్దుల్ షా గొప్ప ముస్లిం మహాత్ముడు చెప్పిన ద్విపద సాహిత్యం వారిని ఆకాలం లో హిందూ, ముస్లిం అనే తారతమ్యం లేదు అందరు ఒకటే అనే సామజిక ఆధ్యాత్మిక స్పృహను కలుగ జెసి, వారి శక్తులతో భక్తులకు ఎన్నో రోగాలనుండి విముక్తి కలిగించి, భక్తి ప్రభోదనలతో పరంపరను కొనసాగించారు. శ్రీ హజరత్ తాజుద్దీన్ బాబా వారి అస్సిసులు పొందాం అని సంతోషంగా చెప్తున్నాం . త్వరలో వారి దర్గా విశేషాలు తో కూడిన చిత్రం టీవీ టూరిజం ద్వారా నిర్మించి విడుదల చేస్తామని ప్రపంచ పర్యాటకులకు ఈ విశేషాలు ఒక అద్భుత చిత్రంగా ఆవిష్కరిస్తామని తెలిపారు. ట్రస్ట్ సభ్యులు చేసిన సత్కారానికి దర్శకుడు మణి భూషణ్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమం లో సీఈఓ సీతారామ స్వామి , కెమెరా కిషోర్, ప్రొడక్షన్ మేనేజర్ మదీనా , అడ్వైసర్ నిర్మల , ఇంచార్జి నరేష్ ఇతరులు పాల్గొన్నారు.

# చోడవరం నుండి సింహాచలం మీదుగా విశాఖకు వెళ్లే బస్సు పునరుద్ధరించాలి



చోడవరం( విజయ భాను న్యూస్)- చోడవరం పట్టణం నుండి సింహాచలం మీదుగా విశాఖ కాంప్లెక్స్ కు వెళ్లే ఆర్టీసీ బస్సును వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. చోడవరం నుండి సింహాచలం వైపు హాస్పిటల్స్ కు ఇతర అనేక అవసరాలకు ప్రయాణికులు గతంలో వెళ్తూ ఉండేవారని, అధికారులు బస్సులు నిలిపివేయడంతో, అటుగా వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వ నేతలు కల్పించుకొని బస్సు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం



ములగాడ : (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 62వ వార్డు పరిధి అంబేద్కర్ కాలనీలోని రామలక్ష్మికి చెందిన కనకదుర్గ వస్త్ర దుకాణంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్లో చెలరేగిన మంటలు కారణంగా క్షణాల వ్యవధిలో దుకాణం మొత్తం వ్యాపించాయి. ఈ ఘటనలో దుకాణంలో సామాగ్రి మొత్తం కాలిపోగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. ఈ సమాచారాన్ని దుకాణ యజమాని పెదగంట్యాడ అగ్నిమాపక సిబ్బంది కి తెలియజేయగ సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అర్పి పరిస్థితి చక్కదిద్దారు కాగా ఈ ప్రమాదంలో సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని యాజమాని బోరున విలపించారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

# రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ




భీమునిపట్నం (విజయభాను న్యూస్ ) : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా చేస్తానని తీసుకున్న నిర్ణయం ఎంతో హర్షణీయం, ఆయన తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం కి కృతజ్ఞత గా శుక్రవారం భీమిలి నియోజకవర్గం లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళా అక్కాచెల్లెళ్ళు తో చైతన్య ర్యాలీ నిర్వహించారు. 1234 వార్డుల్లో అశేష ప్రజానీకం తో ర్యాలీ గా వెళ్ళి దివంగత నేత వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం కి మంత్రి పూల మాలలు వేసి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నేటి వరుకు ఏ ముఖ్యమంత్రి కూడా తీసుకోలేని 26 జిల్లాల రాష్ట్ర ఏర్పాటు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకోవడం పరిపాలనా వీకేంద్రీకరణ కు తొలిమెట్టు అని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడిచేలా ఇలాంటి ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవాలంటే ఉన్నతంగా ఆలోచించే ఆలోచనతత్వం ఉన్న నాయకుడే అది సాధ్యం అలాంటి గొప్ప ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని . .దేశంలో రెండో అతిపెద్ద మున్సిపాలిటీ మరియు చరిత్ర లో లిఖించబడిన చారాత్రాత్మిక కట్టడాలు కలిగిన భీమిలి ని రెవెన్యూ డివిజన్ ప్రకటించడం ఎనలేని కీర్తి ప్రతిష్టతలకు గుర్తింపుతో పెద్ద పీట వేయడం లాంటిదని భీమిలి నియోజకవర్గం కి శాసనసభ్యుడు గా ఉండటం మీ అందరికి సేవలు చేసి మీ అందరి ఆదరాభిమానాలు సంపాదించుకోవడం నాకు ఎంతో సంతోషం గా ఉందని, వీకేంద్రీకరణ కోసం 26 రాష్ట్రాల తో పాటు పశ్చిమ గోదావరి జిల్లా కు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు - కృష్ణా జిల్లాకు దివంగత నేత నందమూరి తారక రామారావు పేరు పెట్టడం ఇచ్చిన మాటను మాట మార్చకుండా మడం తిప్పకుండా చేయడం ఒక్క ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే చెల్లిందని అన్నారు.ఈ చైతన్య ర్యాలీ కార్యక్రమంలో

1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు , నాలుగవ వార్డ్ కార్పొరేటర్ డి కొండబాబు,రెండవ వార్డ్ ఇన్ ఛార్జ్ ఎస్ కరుణాకర్ రెడ్డి ,3 వ వార్డు ఇన్ ఛార్జ్ మైలపల్లి షణ్ముఖ రావు,అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, చిల్లా భాస్కర్ రెడ్డి, చిల్లా వంశీ రెడ్డి, కోండ్రు రామసూరప్పడు, పి.ఎర్రయ్య రెడ్డి ,చెల్లూరి గౌరినాయుడు, అనపర్తి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల పునర్ వ్యవస్థీకరణను స్వాగతిస్తూ భారీ ర్యాలీ



గాజువాక : (విజయభాను న్యూస్) : జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 13 జిల్లాలను 26 జిల్లాలుగా పెంచే ప్రక్రియ చేపట్టిన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ పల్లా చిన తల్లి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియ జేస్తూ కొత్త గాజువాక జంక్షన్ నుండి పాత గాజువాక వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు అనంతరం పాత గాజువాక వరకు సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయానికి మద్దతు గా పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ పల్లా చిన తల్లి ,డైరెక్టర్ యువశ్రీ, కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు, రాజాన రామారావు, మహిళ నాయకులు రామ లక్ష్మి, సనపల సుధ,ఆశా, పూడి శాంతి, విజయ లక్ష్మి, కృప, రాజాన వెంకట్రావు, మహమ్మద్ గౌస్, బొడ్డా గోవింద్ జగన్నాథ్, పల్లా పెంటరావు,గోరుసు సత్యం, గొందేసి పెంటయ్య, రాజారావు, డైరెక్టర్లు వార్డు అధ్యక్షులు,మహిళలు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి జోనల్ కార్యాలయ సిబ్బంది రిలే నిరాహారదీక్ష



భీమునిపట్నం (విజయభాను న్యూస్ ) : ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన కోరికలు తీర్చాలనీ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఫిట్మెంట్ పట్ల పునరాలోచించుకోవాలని, భీమిలి జోనల్ కార్యాలయం సిబ్బంది స్థానిక జోనల్ కార్యాలయం ఆవరణలో భీమిలి జోన్ పి అర్ సి సాధన సమితి అద్యక్షుడు కె గోపాల కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఆర్సీ ఇవ్వాలని సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో జోనల్ కార్యాలయం సిబ్బంది లక్ష్మీనారాయణ, కె. శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం మహాలక్ష్మి నాయుడు,పి అప్పారావు,కె వినోద్, పి. అప్పారావు, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్కులమ్మతల్లి తీర్థమహోత్సవం

- బారీఅన్నసమారాధన-విశేషస్పందన - అన్నసమారాధనను ప్రారంభించిన ఎంపిపి, జడ్పిటిసి



పరవాడ (విజయభాను న్యూస్ ) : మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో సినిమా హాల్ జంక్షన్ లో వెలిసిన సిరిపురపు వారి పేరంటాలు శ్రీ అక్కులమ్మ తల్లి తీర్థ మహోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పరవాడ ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు వీరిని పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేసి , ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమరధన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ప్రారంభించారు.ఈ అన్నసమారధనకు విశేషస్పందన లభించింది.చుట్టు ప్రక్కల ప్రజలు అందరూ ఈఅన్నసమారాధనలో పాల్గొనీ అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కరోనా నుంచి యావత్ ప్రపంచం పూర్తిగా కోలుకుని ప్రజలు సుఖశాంతులతో జీవంచాలని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ప్రజల పై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పరవాడ వార్డు మెంబెర్లు గండి ఈశ్వరరావు, పైల అప్పలనాయుడు (అప్పి), సిరిపురపు రాజేష్, వై.సి.పి నాయకులు పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# విజయభాను

## సంపాదకీయం

### భావితరానికి బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదును పెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయిల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్సహిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్‌కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్‌వాటర్‌కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిందే!

## సేవ చేయడం భగవంతుడు వరం

### - జాగరపు శ్రీను



గాజువాక :( విజయ భాను న్యూస్ ): మహాత్మ మదర్ థెరిస్సా మహనీయుల ఆశయ సాధన కు కృషి చేస్తున్న గాజువాక బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, అఖిలభారత మానవహక్కుల సంఘం విశాఖ జిల్లా యూత్ అధ్యక్షుడు, గాజువాక కన్స్యూమర్ రైట్స్ కన్వీనర్ గాజువాక జాగరపు శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం కరోనా మహమ్మారి పై ప్రజల్లో అవగాహన కల్పించారు. అదే విధంగా కరోనా మహమ్మారిని విజృంభించ కుండా తమ ప్రాణాలు సైతం త్యాగం చేస్తూ ఎండను కూడా లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న గాజువాక తాసిల్దార్, సిబ్బంది కి పెదగంట్యాడ న్యూ పోర్ట్ పోలీస్ సిబ్బందికి, పెదగంట్యాడ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బందికి తనవంతు సాయంగా మాస్కులు, శానిటీసర్, గ్లౌస్లు పంపిణీ చేశారు. ప్రజలందరూ హాయిగా ఉండాలని తమ జీవితాలను పణంగా పెట్టి పని చేస్తున్న వారందరికీ ఇవే మా ప్రణామాలని అన్నారు. కరోనా వ్యాధి వ్యాప్తి చెందకుండా మనం అందరూ బాధ్యత వహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బుజ్జిగాడు చికెన్ సెంటర్ అధినేత కింతాడ బుజ్జి , ఎం సన్యాసి దొర గారు,చలపాక రమేష్,తోకాడ శ్రీను,పి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.



## అన్నార్ధులకు అండగా ...




కంచరపాలెం : ( విజయ భాను న్యూస్ ): జీవీఎంసీ 50 వ వార్డు పరిధి మురళీ నగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు వి. ప్రమీలా అన్నార్ధులకు అండగా నిలిచారు . ఈమేరకు వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు పల్లా.చంద్రమౌళి . ధర్మపత్ని.బోర్డు అఫ్ డైరెక్టర్ పల్లా.అరుణ అరవై వ జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు .సేవా కార్యక్రమంలో మురళీ నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల.వరప్రసాద్ పాల్గొన్నారు . కార్యక్రమంలో బాగంగా రహదారి పక్కన జీవనం సాగిస్తున్న అన్నార్ధులకు రగ్గులు,దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసారు . కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ మురళీ నగర్ అద్యక్షులు కే . ద్వారకానాథ్ , కొసాధికారి మళ్ళా.రామకృష్ణ దంపతులు మహిళా వాకర్స్ క్లబ్ పూర్వ.అధ్యక్షులు కే .మాధవి ,ఓం వాకర్స్ క్లబ్ కార్యదర్శి ఎల్ .వి .సుధాకర్, కొసాధికారి సనపల.భానుప్రకాష్, సహ కార్యదర్శి ఎస్ . పుష్పలత, జాలి వాకర్, బి . వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త, మురుగు నీటి పన్నులు చెల్లించకండి-సిపిఎం




మధురవాడ : చెత్త,మురుగు నీటి పన్నులు చెల్లించవద్దని సిపిఎం పిలుపునిచ్చింది. శుక్రవారం సీపీఎం మభూరావాడ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కోమ్మాది గ్రామ ప్రజలుతో కలిసి 38వ సచివాలయం వద్ద శుక్రవారం చెత్త, మురుగు నీటి పన్నులు విధానం వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త పన్నుల విధానంకు వ్యతి రకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజలు ఇప్పటికే అన్ని విధాల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నడూ లేని విధంగా ప్రజలపై కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వాలు భారాలు వేస్తున్నారని జోన్ కార్యదర్శి డీ అప్పలరాజు అన్నారు. ఈ కరోనా మహమ్మారి కాలం లో ప్రజలను ఆదుకోవలసిన ప్రభుత్వాలు కొత్తగా చెత్త,మురుగు నీటి పైన పన్నులు వేయడం దుర్మార్గమన్నారు తక్షణమే జీ ఓ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో సియ్యద్రి పైడితల్లి, ఎస్ సన్యాసిరావు, ఎస్ రాము, జీ అప్పలనాయుడు,ఎస్ గురుమర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను ఇబ్బంది పెట్టె విధానాలు వద్దు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : పేద ప్రజలను ఇబ్బంది పెట్టె విధానాలు మానుకోవాలని , ఓటిఎస్ ను రద్దు చేయాలని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి , సర్పంచ్ ధర్మిరెడ్డి నాయుడుబాబు అన్నారు . శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు . వన్ టైం సెటిల్మెంట్ కింద డబ్బులు అడగడం అన్యామన్నారు . టిడిపి అధికారంలోకి వస్తే ఉచితంగా రిజిస్టేషన్ చేసి అందిస్తామన్నారు .

## కోవిడ్ కేర్ కేంద్రాలు సిద్ధం

శ్రీకాకుళం :- జిల్లాలో 12 కోవిడ్ కేర్ కేంద్రాలు సిద్ధం చేసామని జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కరోనా 3 వ దశలో కేసులు పెరుగుతున్న దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలో 11 మండలాల్లో 12 కోవిడ్ కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హెూమ్ ఐసోలేషన్ అవకాశం లేనివారు కోవిడ్ కేర్ సెంటర్లను వినియోగించు కోవాలన్నారు.

## పంచాంగం

| తిథి : ఏకాదశి రా. 8.40 జ్యేష్ఠ తె. 2.51 ఉ.వ. 9.41ల 11.11 | శనివారం 29-01-2022 |
|---|---|

a **మేషం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెం టేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యో గస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరి ష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంత రంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



**భారత** దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మథనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకునేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

### సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# పొట్టపై మడతా? ఉందిగా మసాజ్



కడుపు భాగంలో మడతలు మీ సౌందర్యాన్ని నాశనం చేస్తున్నాయి, పలు క్రీములు వాడి విసిగిపోయారా, ఆందోళణ చెందకుండి. ప్రకృతి ప్రసాదించిన సహజసిద్ధ వనరులను సద్వినియోగం చేసుకుని నవయువ్వన్నంగా నిలవండి. హార్మోన్లలో మార్పులు, శరీరం వాస్తవ బరువును కోల్పోయిన సందర్భాల్లో మడతలు ఏర్పడతాయి. అయితే వీటిని నియంత్రించి, మృదువైన చర్మాన్ని తిరిగి సొంతం చేసుకునేందుకు సమగ్ర ఆహార ప్రణాళికను పాటించాలి.

ముఖ్యంగా విటమిన్ 'సీ', 'ఏ' పోషకాల గల ఆహారాన్ని ప్రణాళికాబద్ధంగా తీసుకోవాలి. ప్రకృతి ప్రసాదించిన ఔషధాలతో శరీరానికి 'మసాజ్' చేస్తే శరీరం పై మడతలు తొలగిపోతాయి. ఈ 'ఆయిల్స్' కోసం మీరు ప్రత్యేకంగా ఖర్చు పెట్టాల్సిన అవసరంలేదు. అన్ని మీ ఇంట్లో దొరికేవే... ఒంటికి ఆయిల్ మసాజ్‌ను పట్టించటం వల్ల చర్మ మృదత్వాన్ని సంతరించుకోవటంతో పాటు రక్త ప్రసరణ వృద్ధి చెందుతుంది. ఈ ప్రభావంతో మీరు ఎప్పుడు ఉల్లాసంగా.. ఉత్సాహంగా కనబడుతుంటారు. మహిళలకు వయసుతో నిమిత్తం లేకుండా ఈ మడతలు వ్యాపిస్తుంటాయి. ముఖ్యంగా మహిళల్లో ప్రసవం అనంతరం ఈ సమస్యలు వేధిస్తుంటాయి. వీటిని సులువుగా నియంత్రించుకునేందుకు అందుకోండి పలు చిట్కాలు.. రెండు టీ స్పూన్ల 'బాదం' నూనెలో 1 టీ స్పూన్ 'వీట్ జర్మ్' ఆయిల్‌ని కలిపి, ఈ మిశ్రమంలో 5 చుక్కలు 'గులాబీ' నూనెతో పాటు 'ఆరెంజ్' ఫ్లేవర్ నూనెను జోడించి మడతల భాగంలో 20 నిమిషాల పాటు సుతి మెత్తంగా మర్దనా చేయించుకోండి.

10 చుక్కల 'రోజ్ మ్యారీ' (దవనము చెట్టు నూనె)ను, 2 టీ స్పూన్ల 'బాదం నూనె'లో కలిపి మడతలకు పట్టించండి. నూనెను చర్మం పీల్చుకునేంతవరకు మసాజ్ చేస్తూనే ఉండండి.

5 చుక్కల 'లావెండర్' ఆయిల్‌లో, తగినంత 'ఆలివ్' ఆయిల్‌ను కలిపి మసాజ్ చేసకుంటే ఫలితం లభిస్తుంది, అదేవిధంగా మూడు టీ స్పూన్ల 'జోజో బా' ఆయిల్‌లో. 5 చుక్కల 'లావెండర్' ఆయిల్‌ను కలిపి మడతల భాగంలో పావుగంట పాటు మసాజ్ చేస్తే మడతలు మటుమాయమవుతాయి.

# దుస్తులు ఎక్కువ కాలం మన్నాలంటే...





మీరు బట్టలు కొన డానికి ఆ మాల్ కి, ఈ మాల్ కి తిరుగుతూ చాలా సమయం, శక్తి, డబ్బులు ఖర్చు పెడుతూ వుంటారు. మీరు మీ విలువైన వనరులను వీటి మీద ఖర్చు చేస్తారు కనుక వాటిని వదలడ అంత తేలికేమీ కాదు. ప్రపంచంలోని ఎంత విలువైన వాటి కోసం కూడా మనం వదులుకోలేని ఇలాంటి బట్టలు మన బీరువాలో చాలానే వుంటాయి. కొన్ని బట్టలు మీకు కొన్ని విషయాలు గుర్తుకు తెస్తాయి, అందుకే అవి చాలా ప్రత్యేకవమైనవి. కానీ మీరు వాటిని తక్కువగా వాడి, ఎక్కువగా దాచి ఉంచితే, అవి పిగిలిపోయే ప్రమాద కూడా వుంది. అందుకే, మీ బట్టలు మరింత కాలం మన్నడానికి మేము మీకు 10 మార్గాలు తీసుకొచ్చాం.

1. మీరు షాపింగ్ చేసేటప్పుడు ఆ బట్టలకు కావలసిన ప్రత్యేకమైన జాగ్రత్తలు ఏవిటో గమనించండి. ప్రత్యేకమైన జాగ్రత్తలు అవసరమైనా ఒక జత కొనాలనిపిస్తుంది. అయితే, ఆ బట్టల గురించి తగు జాగ్రత్త తీసుకోలేమేమో అనుకుంటే మాత్రం దాన్ని కొనకండి. ఉదాహరణకు, మీరు నిత్యం మీ బట్టలను డ్రై క్లీన్ చేసుకోలేకపోతే అలాంటి జతలు కొనకండి.

2. విభజించి పాలించండి: ప్రతి జత ప్రత్యేకమైన వస్త్రంతో తయారౌతుంది, కనుక దానికి తీసుకోవాల్సిన జాగ్రత్త మారి పోతూ వుంటుంది. దానికి కావలసిన ప్రత్యేకమైన జాగ్రత్త రీత్యా మీ బట్టలను విభజించండి. నిత్యం ధరించే వాటిని ప్రత్యేకమైన జాగ్రత్త కావలసిన వాటి నుంచి వేరు చేయండి. దాని వల్ల వాటిని ధరించే టప్పుడు, ఇస్త్రీ చేసేటప్పుడు తేలికౌతుంది.

3. వేలాడతీయండి లేక మడత పెట్టండి. కొన్నిటిని తేలిగ్గా మడత పెట్టి మీ బీరువాలో పెట్టవచ్చు, అయితే కాక్ టైల్ డ్రస్సులు లేదా సూట్ల లాంటివి హాంగర్ కు తగిలించాలి. వాటిని జాగ్రత్తగా గుర్తు పెట్టుకునేలా చూసుకోండి. మడత పెట్టాల్సిన వాటిని వేలాడ తీయకండి, వేలాడ తేయాల్సినవుఇ మడత వేయకండి.

4. ముదురు, లేత రంగు బట్టలు ఎప్పుడూ కలిపి వుతకకండి ముదురు రంగు దుస్తులు ఉతికేతప్పుడు రంగు కోల్పోతాయి. వాటిని లేత రంగు బట్టలతో కలిపి ఉతికితే అన్నీ పాడైపోతాయి. అందుకని రంగు పోదని నమ్మకంగా తెలిస్తే తప్ప వాటిని విడిగానే ఉతికేలా జాగ్రత్త పడండి.

6. ఉతకడానికి చల్లటి నీళ్ళు వాడండి. వేడి నీళ్ళు దీర్ఘ కాలంలో మీ బట్టలను పాడు చేస్తాయి. కాబట్టి ఎప్పుడూ చల్లటి నీళ్ళతోనే బట్టలు ఉతకడం శ్రేయస్కరం.

7. బట్టలు ఆరబెట్టే యంత్రం వాడకండి బట్టలు ఆరబెట్టే డ్రైయర్ నుంచి వచ్చే వేడికి రంగులు పోవడమే కాక దీర్ఘ కాలం వాడితే బట్ట కూడా పాడయ్యే ప్రమాదం వుంది. వాటిని ఎండలో వేసి వాటంతట అవే ఆరనీయండి. ఇందుకు మీ బట్టలు కూడా మిమ్మల్ని ఎంతగానో దీవిస్తాయి.

8. వాటిని జాగ్రత్తగా భద్రం చేయండి. ఋతువులను బట్టి వాడే బట్టలకు తేమ, ఫంగస్ పట్టకుండా ఉండేలా భద్రం చేయండి. మీ బీరువాలో యాంటి- ఫంగల్ టాబ్లెట్లు వాడి మీకిష్టమైన స్వెటర్ కు చిల్లులు పడకుండా చూసుకోండి.

9. పాడితే వెంటనే మరమ్మతు చేయండి. మీ బట్టలకుండే గుండీలు ఊడిపోయినా, లేక అవి చిరిగినా వెంటనే వాటిని బాగు చేసుకోండి. అవి పూర్తిగా పాడయ్యే దాకా ఆగకండి. మీ బట్టలను చక్కగా చూసుకోండి, అవి చాలా కాలం మన్నుతాయి.

10. సూచనలు పాటించండి.

బట్టలు కొన్నప్పుడు వాటికి వుండే టాగ్ ల మీద వాటిని గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రాసి వుంటుంది. వేర్వేరు వస్త్రాలను ఒకేలా చూడలేం. వాటితో పాటు వచ్చే సూచనలను బట్టి వాటిని చక్కగా ఉతకడం, ఆరవేయడం, ఇస్త్రీ చేయడం సాధ్యమౌతుంది.




# దహించే ఆకలికి



ప్రతిరోజూ మనం తీసుకునే ఆహారంలోనే అందవమైన ఆరోగ్యం దాగుంది. ఇందులో పెరుగు దివ్యౌషధంలా పనిచేస్తుంది. పెరుగులోని గుణాలేంటో తెలుసుకుందాం. ప్రతిరోజు పెరుగు సేవిస్తుంటే శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెరిగి జబ్బులు రాకుండా అడ్డుకుంటుంది.అయితే పెరుగుతో రుచికరమైన పచ్చళ్లు కూడా చేసుకోవచ్చు వంటల్లో...అవేమిటో చూద్దామా...

పెరుగులో వాము కలుపుకుని సేవిస్తే మలబద్ధకం తగ్గి ఉపశమనం కలుగుతుంది. వేసవి కాలంలో పెరుగుతో చేసిన మజ్జిగ లేదా పెరుగులో చక్కెర కలుపుకుని లస్సీలాగా సేవిస్తే శరీరంలో వేడి తగ్గి ఉపశమనం కలుగుతుంది. ఎండల్లో తిరిగేవారు లస్సీని సేవిస్తుంటే ఆరోగ్యంగా ఉంటారంటున్నారు వైద్య నిపుణులు. పెరుగు సేవించడం వలన జీర్ణశక్తి పెరుగుతుంది. పెరుగులో కాల్షియం అధికంగా ఉంటుంది. ప్రతిరోజు పెరుగును సేవించడం వలన ఉదరసంబంధిత జబ్బులు మటుమాయమౌతాయి. జలుబు, శ్వాసకోశ సంబంధిత జబ్బులతో బాధపడేవారికి పెరుగు దివ్యౌషధంలా పనిచేస్తుంది. అల్సర్‌తో బాధపడేవారు పెరుగు తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. నోట్లో పొక్కులు ఏర్పడి నోరుపుండైతే పెరుగును నోట్లో పోసుకుని పుక్కిలిస్తుంటే ఉపశమనం కలుగుతుందంటున్నారు వైద్యులు..

**క్యారట్ పెరుగు పచ్చడి:**

కావలసినవి: క్యారట్ తురుము - అర కప్పు, పెరుగు - 2 కప్పులు, పచ్చి మిర్చి - 4 (మిక్సీలో వేసి మెత్తగా చేయాలి) శనగపప్పు - టీ స్పూను,

మినపప్పు - టీ స్పూను, ఆవాలు - టీ స్పూను, జీలకర్ర - అర టీ స్పూను, ఎండు మిర్చి - 6, కరివేపాకు - రెండు రెమ్మలు, పసుపు - చిటికెడు,

ఉప్పు - తగినంత, ధనియాల పొడి - అర టీ స్పూను, జీలకర్ర పొడి - అర టీ స్పూను, నూనె - 2 టేబుల్ స్పూన్లు

తయారీవిధానం: బాణలిలో నూనె వేసి కాగాక క్యారట్ తురుము వేసి పచ్చి వాసన పోయేవరకు వేయించి పక్కన ఉంచాలి. గిన్నెలో పెరుగు, ఉప్పు, పసుపు, కొద్దిగా నీళ్లు వేసి గిలక్కొట్టాలి. బాణలిలో నూనె కాగాక శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర , ఎండు మిర్చి, కరివేపాకు వరుసగా వేసి వేయించాలి. చిలకరించిన పెరుగులో... వేయించి ఉంచుకున్న క్యారట్ తురుము వేసి కలపాలి. వేయించి ఉంచుకున్న పోపు జత చేయాలి. ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలిపి సర్వ్ చేయాలి. ఇది అన్నంలోకి, రోటీలలోకి బాగుంటుంది.

**కొత్తిమీర పెరుగు పచ్చడి:**

కావలసినవి: కొత్తిమీర - ఒక కట్ట (పెద్దది); పెరుగు - 4 కప్పులు; పచ్చి మిర్చి - 8; ఆవాలు - టీ స్పూను ; జీలకర్ర - టీ స్పూను; శనగపప్పు - టీ స్పూను; ఎండు మిర్చి - 8 (ముక్కలు చేసుకోవాలి); మినప్పప్పు - టీ స్పూను; పసుపు - కొద్దిగా; ఉప్పు - తగినంత; నూనె - 2 టీ స్పూన్లు; ఉల్లి తరుగు - పావు కప్పు

తయారీ విధానం: మిక్సీలో కొత్తిమీర, పచ్చి మిర్చి, ఉప్పు వేసి మెత్తగా చేయాలి. గిన్నెలో పెరుగు, పసుపు, కొద్దిగా నీళ్లు పోసి చిక్కగా గిలక్కొట్టాలి. బాణలిలో నూనె వేసి కాగాక శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి వరుసగా వేసి వేయించాలి. కొత్తిమీర మిశ్రమం, వేయించి ఉంచుకున్న పోపు... పెరుగులో వేసి కలపాలి. ఉల్లి తరుగు జత చేసి బాగా కలిపి వడ్డించాలి.

**కొబ్బరి పెరుగు పచ్చడి:**

కావలసినవి: కొబ్బరి తురుము - కప్పు; పెరుగు - 3 కప్పులు; శనగపప్పు - టీ స్పూను; మినప్పప్పు - టీ స్పూను; ఆవాలు - టీ స్పూను; జీలకర్ర - అర టీ స్పూను; ఎండుమిర్చి - 6; పచ్చి మిర్చి - 2; కరివేపాకు - రెండు రెమ్మలు; పసుపు - చిటికెడు; ఉప్పు - తగినంత; నూనె - టీ స్పూను; అల్లం తురుము - పావు టీ స్పూను; కొత్తిమీర - చిన్నకట్ట; కీరా చక్రాలు - 4; అల్లం తురుము - టీ స్పూను

తయారీ విధానం: మిక్సీలో కొబ్బరి తురుము, అల్లం తురుము, పచ్చి మిర్చి, ఉప్పు వేసి మెత్తగా చేసుకోవాలి. గిన్నెలో పెరుగు, పసుపు, కొద్దిగా నీళ్లు వేసి గిలక్కొట్టాలి. స్టౌ మీద బాణలిలో నూనె కాగాక శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు వరసగా వేసి వేయించాలి. మెత్తగా చేసుకున్న కొబ్బరి తురుము మిశ్రమాన్ని పెరుగులో వేసి కలపాలి. వేయించి ఉంచుకున్న పోపును జత చేసి బాగా కలపాలి.

కొత్తిమీర, కీర చక్రాలతో గార్నిష్ చేసి వడ్డిం చాలి. ఇది దోసెలు, ఇడ్లీలలోకే కాకుండా అన్నంలోకి కూడా రుచిగా ఉంటుంది.

**పొట్లకాయ పెరుగు పచ్చడి:**

కావలసినవి: పొట్లకాయ ముక్కలు - కప్పు; పెరుగు - 4 కప్పులు; పచ్చి మిర్చి - 8; జీలకర్ర - టీ స్పూను; ఆవాలు - టీ స్పూను; శనగపప్పు - టీ స్పూను; ఎండు మిర్చి - 8 (ముక్కలు చేసుకోవాలి); మినప్పప్పు - టీ స్పూను; పసుపు - కొద్దిగా; ఉప్పు - తగినంత; నూనె - 2 టీ స్పూన్లు; ధనియాల పొడి - టీ స్పూను; ఇంగువ - కొద్దిగా; కరివేపాకు - 2 రెమ్మలు; కొత్తిమీర - చిన్న కట్ట

తయారీ విధానం: ఒక గిన్నెలో పొట్లకాయ ముక్కలు, ఉప్పు, పసుపు వేసి ఉడికించి చల్లార్చాలి. మరో గిన్నెలో పెరుగు, తగినన్ని నీళ్లు వేసి గిలక్కొట్టాలి. బాణలిలో నూనె కాగాక ఇంగువ, శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి, కరివేపాకు వరుసగా వేసి వేయించాలి. ఉడికించుకున్న పొట్లకాయ ముక్కలను వేయించి ఉంచుకున్న పోపుతో సహా పెరుగులో వేసి బాగా కలపాలి. ధనియాల పొడి జత చేసి, కొత్తిమీరతో గార్నిష్ చేసి వడ్డించాలి.

**అరటి దూట పెరుగు పచ్చడి:**

కావలసినవి: అరటి దూట - చిన్న ముక్క; పెరుగు - మూడు కప్పులు; పచ్చి మిర్చి - 6; ఆవాలు - టీ స్పూను; జీలకర్ర - టీ స్పూను; శనగపప్పు - టీ స్పూను; ఎండు మిర్చి - 8 (చిన్న ముక్కలుగా చేసుకోవాలి); మినప్పప్పు - టీ స్పూను; పసుపు - కొద్దిగా; ఉప్పు - తగినంత; నూనె - 2 టీ స్పూన్లు; కరివేపాకు - 4 రెమ్మలు

ఒక గిన్నెలో అరటి దూట ముక్కలు, పచ్చి మిర్చి ముక్కలు, తగినంత ఉప్పు వేసి ఉడికించాలి. బాణలిలో నూనె కాగాక శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు వరుసగా వేసి వేయించాలి. ఒక గిన్నెలో పెరుగు, తగినన్ని నీళ్లు వేసి గిలక్కొట్టాలి ఉడికించిన అరటిదూట ముక్కలు పెరుగులో వేసి కలపాలి వేయించి ఉంచుకున్న జత చేసి, బాగా కలిపి వడ్డిం చాలి.

**టొమాటో పెరుగు పచ్చడి:**

కావలసినవి:

టొమాటోలు - పావు కిలో; పెరుగు - 5 కప్పులు; పచ్చి మిర్చి - 8; జీలకర్ర - టీ స్పూను; ఆవాలు - టీ స్పూను ; శనగపప్పు - టీ స్పూను; ఎండు మిర్చి - 8 (ముక్కలు చేసుకోవాలి); మినప్పప్పు - టీ స్పూను; పసుపు - కొద్దిగా; ఉప్పు - తగినంత; నూనె - 2 టీ స్పూన్లు; కరివేపాకు - 2 రెమ్మలు

తయారీ: టొమాటోలను చిన్న చిన్న ముక్కలుగా తరగాలి. బాణలిలో నూనె వేసి కాగాక శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి, కరివేపాకు వరుసగా వేసి వేగాక, టొమాటో ముక్కలు జత చేయాలి. పసుపు, ఉప్పు వేసి టొమాటో ముక్కలు మెత్తగా అయ్యే వరకు ఉడికించి చల్లార్చాలి గిన్నెలో పెరుగు, తగినన్ని నీళ్లు పోసి చిక్కగా గిలక్కొట్టాలి.

ఉడికించి ఉంచుకున్న టొమాటో మిశ్రమం వేసి బాగా కలిపి వడ్డించాలి.

**వెజిటబుల్ పెరుగు పచ్చడి:**

కావలసిన పదార్థాలు :

పెరుగు... అరలీటరు

క్యారెట్... 50గ్రా, బీన్స్... 50గ్రా, తీపి గుమ్మడికాయ... చిన్నముక్క, పచ్చికొబ్బరి... అర చిప్ప, పచ్చిమిర్చి...ఆరు, జీలకర్ర... అరటీ,ఎండుమిర్చి... 3, ఆవాలు... పావు టీ, కరివేపాకు... ఒక రెమ్మ, ఉప్పు... తగినంత,

నూనె... 3 టీ.బియ్యం... పావు కప్పు పసుపు... పావు టీ.

తయారీ విధానం : బియ్యం కడిగి ఓ పది నిమిషాలు నానబెట్టి మెత్తగా రుబ్బాలి. క్యారెట్లు, బీన్స్, గుమ్మడికాయలను ముక్కలుగా కోసి ఉప్పు వేసి ఉడికించాలి. పెరుగును బాగా గిలకొట్టి అందులో పచ్చికొబ్బరి, పచ్చిమిర్చి తురుము, జీలకర్ర, బియ్యంముద్ద వేసి చిక్కగా అయ్యేవరకూ మరిగించాలి. తరవాత అందులోనే ఉడికించి ఉంచిన ముక్కలు వేసి మరికాసేపు మరిగించాలి. ఓ గిన్నెలో నూనె వేసి ఎండుమిర్చి, ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, పసుపు వేసి తాలింపు చేసి పెరుగు మసాలాలో కలిపి, ఉప్పు సరిచూడాలి. అంతే వెజిటబుల్ పెరుగు పచ్చడి సిద్ధమైనట్లే..

**దోసకాయ పెరుగు పచ్చడి:**

దోసకాయ పెరుగు పచ్చడి చూడ్డానికి కూడా చాలా బాగుంటుంది. ఈ బ్లాగ్ టెంప్లేట్ మాదిరి తెలుపుమీద ఆకుపచ్చ డిజె%న్. కాయలో సహజ సిద్ధంగా ఉన్న నీరు వల్ల ఎండాకాలంలో ఎంతో మంచిది. పచ్చికాయ ముక్కలు గా కోసుకుని తింటే చాలా బాగుంటుంది. కొందరు ఉప్పు, కారం కూడా అద్దుకొని తింటారు కానీ నాకయితే ఉత్తదే ఇష్టము.ఇంతకీ పెరుగు పచ్చడి ఎట్ల తయారు చేయాలో చూద్దాం.

కావలసిన పదార్థాలు: దోసకాయ = లేతగా ఉంటే బాగుంటుంది. కొంచెం ముదిరినా కూడా ఫర్వాలేదు. చక్కగా కడిగి తురిమి పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలు = కారం తినేవాళ్ళను బట్టి, కాయల కారాన్ని బట్టి చూసి వేసుకోవాలి. పెసరబేడలంత చిన్నగా తరిగితే కారం తెలీదు.

ఉప్పు = తగినంత, కరివేపాకు, కొత్తిమీర = సువాసనకు. ఒక చిటికెడు పసుపు.

తిరగవాతకు ఒక చెంచా నెయ్యి, ఆవాలు, మినపబేడలు, ఎండుమిరపకాయలు, ఇంగువ.

**తయారు చేసే పద్ధతి:**

పెరుగు ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో తురిమిన దోసకాయ (పచ్చిదే) వేసి, తగినంత ఉప్పు, ఒక చిటికెడు పసుపు, పచ్చి కరివేపాకు, కొత్తిమీర తరిగి వేసుకోవాలి.

ఇప్పుడు నెయ్యి తో తిరగవాత పెట్టి పెరుగు పచ్చడిలో కలపాలి. నెయ్యి, ఇంగువ వాసనతో ఘుమఘుమలాడుతున్న పచ్చడి తయారు.

గమనికలు: నెయ్యి తప్పనిసరి. భోజనంలో ఒక అదనపు ఆధ రువు గా, పలావ్, ఫ్రైడ్రై%స్ లాంటి వాటికి కూడా పనికి వస్తుంది. చపాతీకి కూడా బాగుంటుంది. వడ్డించడానికి కొంచెం ముందుగా చేసుకోవాలి. బాగా ముందే చేస్తే తాజాగా ఉండదు.

పచ్చి అరటికాయతో మనము చాలా రకాల కూరలను చేసుకుంటాము.అరటి చెట్టులోని ప్రతి భాగంతోను కూర వండుతారు.అన్నింటికన్నా మన తెలుగువాళ్ళకు ఎక్కువగా నచ్చేవి రోటిపచ్చళ్ళు.పొట్లకాయలోను, అరటికాయలోను పెరుగు వేసి చేసుకుంటే చాలా బాగుంటాయి.కానీ వేసే పెరుగు కొంచం పుల్లగా ఉండాలి అలానే ఎంత వేయాలో కూడా తెలిసి ఉండాలి.అప్పుడే ఆ పచ్చడి రుచి బాగుంటుంది.

**కూర అరటికాయ పెరుగు పచ్చడి:**

కావలసినవి:

పెరుగు : 1/2లీ, పచ్చిమిర్చి:10, ఉప్పు: రుచికి సరిపడ, చింతపండు: కొంచం,

పసుపు: చిటికెడు, కరివేపాకు: 2రెమ్మలు, వెల్లుల్లి రెబ్బలు 6, పచ్చిశెనగపప్పు :1స్పూన్,

మినపప్పు: 1స్పూన్, ఆవాలు, 1/4స్పూన్, జీర: 1/2స్పూన్, ఇంగువ: చిటికెడు, కొత్తిమీర తరుగు: కొంచం, ఉల్లిపాయ: 1, నూనె, 3 స్పూన్స్

కూర అరటికాయను ఉడికించుకుని, తోలు తీసి ముక్కలుగా తరిగి పక్కన పెట్టుకోవాలి.

స్టౌ మీద కడాయి పెట్టి నూనె వేసి అందులో పచ్చిమిర్చి, చింతపండు వేసి వేయించుకుని తీసి చలా ర్చు కోవా లి. మిక్సీ జార్ లో వేయించుకున్న పచ్చిమిర్చి, చింత పండు, కొన్ని వెల్లుల్లి రెబ్బలు, కొంచం జీర, రుచికి సరిపడ ఉప్పు, కొంచం కరివేపాకు వేసి ఒకసారి మిక్సీ వేయాలి. అవి కొంచం నలి గాక అందులో ఉడికించిన

# సైకిల్ మెకానిక్ ఐఏఎస్ సాధించాడు...



ముంబై: చిన్నవయసులోనే తండ్రి మరణించడంతో తన చదువుని ఆపేశాడో బాలుడు. అయితే చదువు మానేసిన ప్రతిసారీ ఏదో ఒకరూపంలో అతడికి ప్రోత్సాహం లభించడంతో తిరిగి చదువుని కొనసాగించి ప్రజాసేవే లక్ష్యంగా ఐఏఎస్ ఆఫీసర్ అయి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే... మహారాష్ట్ర పాల్ఘర్ జిల్లా, బైసర్ పట్టణానికి చెందిన వరుణ్ భరన్వాల్‌కి చిన్నతనంలో డాక్టర్ అవ్వాలని కోరిక ఉండేది. వరుణ్ తండ్రికి సైకిల్ రిపేర్ షాపు ఉంది. దాంట్లో వచ్చిన సంపాదనతో కుటుంబాన్ని పోషించేవాడు. వరుణ్‌తో పాటు అతడి సోదరికి కూడా మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నదే ఆయన లక్ష్యం. ఈ క్రమంలో వరుణ్ 2006లో పదోతరగతి పరీక్షలు రాసిన తర్వాత తండ్రి గుండెజబ్బుతో మరణించాడు. సైకిల్ షాపు లాభాల్లోనే కొనసాగుతున్నప్పటికీ, తండ్రి ఆసుపత్రి బిల్లులు చెల్లించలేక వరుణ్ కుటుంబం అప్పులపాలైంది. వరుణ్ సోదరి టీచర్ అయినప్పటికీ ఆమె వేతనంతో ఇల్లుగడవడమే కష్టంగా మారింది. ఇంటి పరిస్థితులను గమనించిన వరుణ్. చదువుకు స్వస్తి చెప్పి, తండ్రి సైకిల్ షాప్ వ్యాపారాన్ని కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు. షాపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్న కొన్ని రోజులకు పదోతరగతి పరీక్షల ఫలితాలు వచ్చాయి. బైసర్ పట్టణంలోనే రెండో మార్కులు విద్యార్థిగా వరుణ్ నిలిచాడు. దీంతో తోటి స్నేహితులు, టీచర్లు వరుణ్ మార్కులను చూసి ఎంతో సంతోషించారు. ఆ తర్వాత అతడిని పైచదువులకు ప్రోత్సహించారు. దీంతో సైకిల్ షాపును తల్లికి అప్పగించి వరుణ్ తిరిగి చదువును కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు. ఇదే సమయంలో మళ్లీ వరుణ్ ఆలోచనలో పడ్డాడు. ఎందుకంటే కాలేజీ ఫీజు పదివేలు రూపాయలు కట్టలేకపోయాడు. ఈ విషయం తెలుసుకున్న వరుణ్ తండ్రికి చికిత్స అందించిన డాక్టర్ కంప్లి.. వరుణ్ కోరికను తెలుసుకొని ఫీజు కట్టేందుకు ముందుకొచ్చాడు. జేబునుంచి పదివేల రూపాయలు తీసివ్వడంతో కాలేజీలో చేరాడు. ఆ తర్వాత నెలవారీ ఫీజు కట్టేందుకు చదువుతోపాటు రేయింబగళ్ళ ఖాళీసమయాల్లో ట్యూషన్లు చెప్పేవాడు. వచ్చిన సంపాదనతో ఫీజులను కట్టుకునేవాడు. ఇలా ఇంటర్ వరకూ చదువుని పూర్తి చేసిన వరుణ్ ఎంఐటీ కాలేజ్ పూన్లో ఇంజనీరింగ్ లో చేరాడు. మొదటి ఏడాది మంచి మార్కులు తెచ్చుకున్న వరుణ్ ఆ తర్వాత స్కాలర్ షిప్ తెచ్చుకొన్నాడు. 2012లో ఇంజనీరింగి చివరి ఏడాది క్యాంపస్ సెలెక్షన్‌లో మల్టీ నేషనల్ కంపెనీ డెలాయిట్‌లో ఉద్యోగం సంపాదించాడు. ఇక తన జీవితం అంతా సుఖమయం అని అనుకున్న సమయంలో మరో మలుపు తిరిగింది. అప్పట్లో అవినీతికి వ్యతిరేకంగా జనలోక్ పాల్ బిల్ కోసం అన్నా హజారే నిర్వహించిన ఉద్యమం వరుణ్‌లో స్ఫూర్తిని నింపింది. దీంతో ప్రజలకు సేవ చేయాలని భావించిన వరుణ్ ఐఏఎస్ ఆఫీసర్ కావాలని నిశ్చయించుకొని, మిత్రుల సహాయంతో ఆర్నెల్లపాటు యూపీఎస్‌సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. ఉద్యోగం మానేసి యూపీఎస్‌సీ పరీక్షలకు ప్రిపేర్ అవడంతో పుస్తకాలు కొనడానికి కూడా ఇబ్బందులు పడ్డాడు. చివరికు ఓ ఎన్జీవో సంస్థ సహాయంతో పుస్తకాలు కొని పట్టుదలతో చదివి 2014 యూపీఎస్‌సీ పరీక్షల్లో 32వ ర్యాంకును సాధించాడు. ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రంలోని హిమ్మత్ నగర్‌లో అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

# త్వరలో శ్రీనివాస సేతు (గరుడ వారధి) ప్రారంభం

- ప్రారంభోత్సవానికి హాజరుకానున్న సీఎం జగన్
- భక్తులకు, స్థానికులకు తీరనున్న ట్రాఫిక్ ఇబ్బందులు
- నిర్మాణ పనులను పరిశీలించిన టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి






తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్) : శ్రీనివాసం సర్కిల్ నుంచి నంది సర్కిల్ వరకు నిర్మాణం దాదాపుగా పూర్తి అయిన శ్రీనివాస సేతు ( గరుడ వారధి) ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేత త్వరలోనే ప్రారంభింపచేస్తామని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన నంది సర్కిల్ సమీపం నుంచి శ్రీనివాసం సర్కిల్ వరకు వారధి మీద ప్రయాణించారు. తుది దశలో ఉన్న పనులను పరిశీలించి ఆఫ్కాన్ సంస్థ అధికారులతో మాట్లాడారు. వారధి మీద ఏర్పాటు చేసిన ఫైబర్ సిగ్నల్స్ ను చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి వారధి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయించాలని పలు మార్లు ముఖ్యమంత్రి ని కోరారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు నిర్మాణం పనులు వేగవంతం చేసి తొలివిడతగా శ్రీనివాసం నుంచి నంది సర్కిల్ వరకు వారధి ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ వారధి ప్రారంభమైతే అటు భక్తులు, ఇటు తిరుపతి స్థానికులకు కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఆఫ్కాన్ ప్రాజెక్ట్ మేనేజర్ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పీఆర్సీ జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ

అమరావతి: పీఆర్సీ అమలుకు ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. ఈ మేరకు ప్రభుత్వ తరపు న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. ఈ పిటిషన్ డివిజన్ బెంచ్ ముందు విచారించాలని, ఇది సింగిల్ బెంచ్ కాబట్టి ను ఇక్కడ విచారించకూడదని అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ హైకోర్టుకు తెలిపారు. శ్రీరామ్ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం రిట్ పిటిషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తదుపరి చర్యలు తీసుకోవడానికి పంపాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

అదే విధంగా అభివృద్ధి వికేంద్రీకరణ, సీఆర్‌డీఏ రద్దు, అమరావతి పిటిషన్లపై ఏపీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరపు వాదనలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 2న ప్రభుత్వం, సీఆర్‌డీఏ తరపున వాదనలు వినిపించాలని ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణ ఫిబ్రవరి2కు వాయిదా వేసింది.

## సింహాద్రి నాధుని సేవలో విశాఖ జిల్లా కలెక్టర్ డా. మల్లికార్జున రావు



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్రవారం నాడు విశాఖ జిల్లా కలెక్టర్ "డా" ఏ మల్లికార్జున రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వీరికి ఈ ఓ సూర్యకళ సాదర స్వాగతం పలికారు. అంతరాలయం లో అప్పన్నను దర్శించుకున్న అనంతరం

ఆలయం లో పవిత్ర కప్పస్తంబాన్ని ఆలింగనం చేసుకున్నారు. పండితులు వేద ఆశీర్వాదం అందించారు. అధికారులు ప్రసాదం అందజేశారు.

# డిప్యూటీ సీఎం తో జాన్ వెస్లీ బేటీ



అమరావతి (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ ఉపముఖ్యమంత్రి, మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాషా ని మర్యాద పూర్వకంగా ఆయన కాంపు కార్యాలయంలో కలవడం జరిగింది. పలువిశాయలు మీద చర్చించారు ముఖ్యంగా పాస్టర్స్ గౌరవ వేతనానికి సంబంధించి , చర్చ్ ల స్థలం సొసైటీ పేరు మీద ఉండాలి అనే నిబంధన వలన చాలా మంది గౌరవ వేతనం పొందటానికి అనర్హులు అయ్యారు.

అందువలన అనిబంధన సడలించే విధంగా చేయాలియని ప్రభుత్వని కోరారు. అదే విధంగా నవసకం పోర్టల్ ఆధారంగా తర్వాత సచివాలయ పోర్టల్ ఆధారంగా చాలా మంది వివరాలు నమోదు కాలేడు అని మరల వారి అందరికి కొత్తగా అవకాశం ఇవ్వాలని కోరారు. అదే విధంగా చర్యలు చేపట్టి మైనార్టీ క్రిస్టియన్ సోదరులు కు న్యాయం చేయవలసిందిగా కోరారు. స్కిల్ దేవలప్మెంట్ సెంటర్స్ కేంద్ర ప్రభుత్వం పతకాలు అను సందించాలిని కోరారు. విదేశీ చదువులు, చిన్న చిన్న వ్యాపారాలకు సంబంధించి రుణాలు మంజూరు అయ్యేలా కేంద్ర ప్రభుత్వ పతకాలు తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం సేంక్షేమ ఫలాలను క్రిస్టియన్ మైనార్టీ సోదరులు కు అందించాలి అని కోరారు.

## సోము వీర్రాజు తక్షణమే క్షమాపణ చెప్పాలి : చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి



అమరావతి: సోము వీర్రాజు తమ ప్రజల మనోభావాలు కించ పరిచేలా మాట్లాడటం దారుణమని చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. కడప ప్రజలు హత్యలు చేసేవాళ్ళని అనడం సరికాదని, అందుకు సోము వీర్రాజు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోము వీర్రాజు వ్యక్తిగత వ్యాఖ్యలా.. పార్టీ స్టాండా చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. 'గతంలో చంద్రబాబు కూడా ఇలానే కడప గుండాలు, రౌడీలు అని మాట్లాడారు. ఇలా మాట్లాడేవాళ్లకు సిగ్గుండాలి, రాయలసీమ సంస్కృతి తెలియకపోతే చరిత్ర చదవాలిని' సూచించారు. సినిమాల్లో లాభాల కోసం, ఫ్యాక్షన్ చూపించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పోలీస్ రికార్డులలో చూస్తే ఎక్కడ క్రైమ్ ఎక్కడుందో అర్థముంటుందని తెలిపారు.

## బూస్టర్ డోసు' ప్రయోగాలకు భారత్ బయోటెక్‌కు అనుమతి..

దిల్లీ: కొవిడ్-19ను నిరోధించేందుకు ముక్కుద్వారా తీసుకునే (BBV154) కొవాగ్జిన్ టీకాను భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. దీన్ని భారత్‌లో బూస్టర్ డోసుగా ఇచ్చేందుకుగానూ తుదిదశ ప్రయోగాలు జరిపేందుకు భారత ఔషధ నియంత్రణ సంస్థ (%ణజ+×%) అనుమతి ఇచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాల్లో వీటిని చేపట్టేందుకు భారత్ బయోటెక్ సిద్ధమైంది. ఇంట్రానాజల్ వ్యాక్సిన్‌లను అందించడం ఎంతో సులభమని.. కొవిడ్ వ్యాప్తిని అరికట్టడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని భారత్ బయోటెక్ పేర్కొంది. ఇక కొవాగ్జిన్, కొవిషీల్డ్ టీకాలను బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో వచ్చేందుకు అనుమతి వచ్చిన కొన్ని గంటల్లోనే బూస్టర్ డోసు ప్రయోగాలకూ అనుమతులు రావడం విశేషం.

# ఏయూ మాజీ వీసీ ఆచార్య ఆర్.రాధాకృష్ణ మృతి



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య రొక్కం రాధాకృష్ణ శుక్రవారం ఉదయం మృతి చెందారు. స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన పరమపదించారు. సోమవారం ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు జరగనున్నాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం 12వ ఉపకులపతిగా 1998 నుంచి 2001 వరకు సేవలు అందించారు. నిరాడంబరునిగా, ఎటువంటి వివాదాలు లేకుండా ఆయన ఉపకులపతిగా సమర్ధవంతంగా సేవలు అందించి ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, సామాజిక అధ్యయనవేత్తగా, పరిపాలనాదక్షునిగా పేరుగాంచిన ఆచార్య రొక్కం రాధాకృష్ణ ఉత్తరాంధ్రలోని కోటబొమ్మాళి దగ్గర కురుడు గ్రామంలో 1942 అక్టోబరు 10న జన్మించారు. ఏయూ నుంచి అర్ధశాస్త్రం, సాంఖ్యక శాస్త్రాలలో పీజీ చేసారు.

అనంతరం పుణే విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డిని, ఔరంగాబాద్ మరట్వాడా యూనివర్సిటీలో ఎకనోమ్యాట్రిక్స్ విభాగంలో 1969లో లెక్చరర్‌గా పనిచేసారు. అనంతరం 1971-80 వరకు అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ రీసెర్చ్‌లో అధ్యాపకునిగా పనిచేశారు. హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ఆర్థికశాస్త్ర విభాగాధిపతిగా సేవలందించారు. 1985లో సెంటర్ ఫర్ ఎకనామిక్స్, సోషల్ స్టడీస్ డైరెక్టర్‌గా పనిచేశారు.



**ఏయూ వీసీగా ప్రత్యేక ముద్ర....**

ఏయూ వీసీగా ఆచార్య ఆర్.రాధాకృష్ణ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఏయూ పీజీలో సెమిస్టర్ విధానం, పరీక్షల్లో గ్రేడింగ్, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను ప్రారంభించడం, రీసెర్చ్ ఫోరంను బలోపేతం చేయడం వంటి అంశాలకు పెద్దపీట వేసారు. ఈయన వీసీగా ఉన్న కాలంలో మాజీ రాష్ట్రపతి, మిసైల్ మేన్ డాక్టర్ ఏ.జి.జె అబ్దుల్ కలాంకు ఏయూ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు.

**ఏయూ సంతాపం...**

ఆచార్య రొక్కం రాధాకృష్ణ మృతిపట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆర్థిక వేత్తగా దేశానికి గర్వకారణంగా ఆయన సేవలు అందించారన్నారు. ఏయూ ఉపకులపతిగా ఒక ప్రత్యేక గుర్తింపును ఆయన పొందారన్నారు. ఇటువంటి మేధావిని కోల్పోవడం వర్సిటీకి తీరని లోటన్నారు.



ఫైల్ ఫొటో

# స్థాయి సంఘంలో అన్ని అంశాలు ఆమోదం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని స్థాయి సంఘం చైర్ పర్సన్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారం జివిఎంసి పాత సమావేశ మందిరంలో జరిగిన స్థాయి సంఘం సమావేశంలో మొత్తం 33 అంశాల పై చర్చ జరిగిన పిదప అన్ని అంశాలు స్థాయి సంఘ సభ్యులు ఆమోదం తెలిపినట్లు చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులైన డి. ఏడు కొండలరావు, మొల్లి లక్ష్మి, సిహెచ్. జానకిరాం, వి. ప్రసాద్, కె.వి. నాగ శశికళ, జి. లావణ్య, యు. రామచంద్ర రావు, టి. వంశీ రెడ్డి, ఎం. సునీత, ఎం. దేముడు, జివిఎంసి అధికారులైన సెక్రటరి ఫణిరాం, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ ఇ. వాసుదేవ రెడ్డి, డి.సి.(రెవెన్యూ) నల్లనయ్య, జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

### వార్డులో ఉన్న గెడ్డలకు రీటైనింగ్ వాల్స్ నిర్మించుటకు

# ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ**







విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జోన్-6 నందు, 87వ వార్డులో ఉన్న గెడ్డలకు రీటైనింగ్ వాల్స్ నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం S చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిరుమల నగర్, వడ్లపూడి, ఆర్.హెచ్. కాలనీ, తిలకవీధి తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథంతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీలో పాల్గొని స్వచ్ఛ సర్వేక్షన్-2022లో మొదటి ర్యాంకుకు అందరూ కృషి చేయాలని, పిన్ పాయింట్ వారీగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి పారిశుద్యాన్ని నిర్మూలించాలని, వార్డులో కాలువలు, రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చూడాలని అధికారులని ఆదేశించారు. పిల్లల పార్కులో అభివృద్ధి చేస్తున్న సేంద్రీయ ఎరువును పరిశీలించి, ప్లాస్టిక్ బ్యాగులు వాడరాదని, గుడ్డ సంచులను పంపిణీ చేశారు. వార్డులో ఫీవర్ సర్వే చేస్తున్నప్పుడే వ్యాక్సిన్ వేసుకోనివారిని వెంటనే వ్యాక్సినేషాన్ వేయించుకునేలా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. వార్డులో యూజర్ చార్జీలు తక్కువగా వసూలు అవుతున్నాయని వాటి వేగం పెంచాలని ఆదేశించారు. వార్డులో కుక్కలు, పందులు ఎక్కువగా కనిపిస్తున్నాయని వాటిని నిర్మూలిం చాలని పట్టణ ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు.

వార్డులో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, డ్రైన్లు, రోడ్లకు మరమత్తులు చేపట్టాలని, కమ్యునిటీ హాలు నిర్మించాలని, ఆర్.హెచ్. పార్కును అభివృద్ధిపరచాలని, ఆర్.హెచ్. కాలానీలో కళ్యాణ మండపం కొరకు ఉంచిన స్థలం ఆక్రమణకు గురి అవకుండా ప్రహరి నిర్మించాలని తిలక్ వీధిలో ఉన్న పార్కుతో పాటు 14 గ్రామాలలో ఉన్న 10 పార్కు స్థలాలను అభివృద్ధి పరచాలని తెలుపగా కమిషనర్ బదులిస్తూ వార్డు అభివృద్ధి పథకంలో పై సమస్యలను పొందుపరిచి అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శ్రీధర్, ఎసిపి రమణ మూర్తి, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, సహాయక ఇంజినీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com